ఆదర్శంగా బోయకొండ అభివృద్ధి

- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
- మూడో రోజు పల్లె బాటలో 40 గ్రామాల్లో పర్యటన
- అంగన్‌వాడీ, సచివాలయ భవనాల ప్రారంభం


మంత్రి పెద్దిరెడ్డికి అమ్మవారి చిత్ర పటాన్ని అందజేస్తున్న చైర్మన్ శంకర్‌నారాయణ


పెద్దకొండమర్రి వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

చౌడేపల్లి: పుణ్యక్షేత్రమైన శ్రీబోయకొండ గంగమ్మ ఆలయాన్ని అత్యంత సుందరంగా, ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్పష్టం చేశా రు. మండలంలో మూడవ రోజు శనివారం జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎంపీ ఎన్.రెడ్డెప్ప, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డితో కలిసి పల్లె బాట కార్యక్రమంలో పాల్గొన్నారు. దిగువపల్లె, కాగతి, వెంగళపల్లె, పెద్దయల్లకుంట్ల, పెద్దకొండామర్రి, చౌడేపల్లె పంచాయతీల్లోని 40 గ్రామాల్లో ఉదయం 7 నుంచి రాత్రి 7 గంటల వరకు మంత్రి ప్రజలతో మ మేకమయ్యారు. ఆయా గ్రామాల్లో పార్టీ శ్రే ణులు, గ్రామస్తులు మంత్రికి ఘనస్వాగతం పలికారు. మహిళలు ఆత్మీయ పలకరింపులతో మహా మంగళ హారతులు పట్టారు. స్థానికులు విన్న వించిన సమస్యలను వెంట నే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మంత్రి మాట్లాడుతూ బోయకొండలో రూ.కోట్ల వ్యయంతో జరుగుతున్న పనులను పరిశీలించి సూచనలిచ్చారు. మాస్టర్‌ప్లాన్‌లో పేర్కొన్న మేరకు మెట్లు ఏర్పాటు చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ శంకర్‌నారాయణ, ఈఓ చంద్రమౌళిని ఆదేశించారు. బోయకొండలో అభివృద్ధి పనులు వేగవంతం చేయా లని సూచించారు. ఇంకా అవసరమైన పను లకు త్వరగా అంచనాలు తయారుచేసి పంపాలన్నారు.

పలు ప్రారంభోత్సవాలు

వెంగళపల్లెలో సచివాలయ భవనం, వైఎస్సార్ హెల్త్ సెంటర్, పక్షిరాజపురం, మర్రిమాకులపల్లె, దిగువ గాజులవారిపల్లె, వెంగళపల్లె, కోటూరు గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలను మంత్రి పెద్దిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పారదర్శక పాలన అందిస్తున్నారని పేర్కొన్నారు.

కేక్ కత్తిరింపులు..

ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా పలుచోట్ల ప్రజాప్రతినిధులు ఏర్పాటు చేసిన కేక్‌లను మంత్రి పెద్దిరెడ్డి కత్తిరించారు. బో యకొండ, భవానీనగర్, కొలింపల్లెలో అభిమానులు, పెద్దకొండామర్రిలో సర్పంచ్ జ యసుధమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌లను కత్తిరించారు.

మహానేత రాజన్నకు నివాళి

పెద్దకొండామర్రి వద్ద దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి కాంస్య విగ్రహానికి నాయకులు నాగభూషణరెడ్డి, శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి పెద్దిరెడ్డి పూ ల మాల వేసి నివాళులర్పించారు. పేదల సంక్షేమం కోసం వైఎస్సార్ ప్రవేశపెట్టిన పథకాలు నేటికీ ఆదర్శంగా ఉన్నాయని కొనియాడారు. ఆయన మార్గంలో సీఎం జగన్‌మోహన్ రెడ్డి అంతకంటే ఎక్కువ సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నారని తెలిపారు.

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

మండలంలో అన్ని గ్రామాల్లో అభివృద్ధి పను లు ఆదర్శంగా జరిగాయిని మంత్రి పెద్దిరెడ్డి స్పష్టం చేశారు. గ్రామాల్లో మంజూరై ఇంకా ప్రారంభించని వాటిని పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ, సర్పంచ్‌లు సోని, షంషీర్, నాగరత్న, జయసుధమ్మ, రఘునాథరెడ్డి, వరుణ్‌భరత్, ఎంపీటీసీ సభ్యురాలు గంగు లమ్మ, లక్ష్మీనర్సయ్య, అపర్ణ, షాహీనా, నా య కులు మునికృష్ణమనాయుడు, రఘు, చిన్నప్ప, రమేష్‌బాబు, శ్రీనివాసులరెడ్డి, నాగభూషణరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, బాబురెడ్డి,బాలాజీయాదవ్,చంద్రశేఖర్, శ్రీనివాసులు, నరసింహారెడ్డి, ప్రభాకర్ యాదవ్, గంగిరెడ్డి, సుబ్రమణ్యం, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యం కావాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

పలమనేరు: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన గ్రామ, వార్డు సచివాలయ కన్వీనర్లు పనిచేయాలని ఎమ్మెల్యే వెంకటేగౌడ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పట్టణ కన్వీనర్ జాఫర్, ఎంపీడీవో కార్యాలయం వద్ద రూరల్ మండల కన్వీనర్ బాలాజీనాయుడు ఆధ్వర్యంలో కన్వీనర్లతో సమావేశం జరిగింది. నియోజకవర్గ పరిశీలకుడు ఖలీల్ అహ్మద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వలంటీర్లతో కలసి కన్వీనర్లు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. మంచిచేస్తున్న ప్రభుత్వాన్ని చూసి అసూయతో ఎల్లోమీడియా చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు గుర్తు చేయాల్సిన బాధ్యత కన్వీనర్లపై ఉందన్నారు. గత ఎన్నికల సమయంలో ఇక్కడి మాజీమంత్రి ఓట్ల కోసం చేసిన శంకుస్థాపనన రాళ్లను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ కన్వీనర్ల బాధ్యతలు, విధులను వివరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర, ఎంపీపీ రోజా, జెడ్పీటీసీ సభ్యురాలు మల్లిక, వైస్ చైర్మెన్లు జయశ్రీ,గజేంద్ర, మున్సిపల్ వైస్ చైర్మన్లు చాన్మా, కిరణ్, వైఎస్సార్ సీపీ పట్టణ మాజీ కన్వీనర్ మండీసుధా, రాష్ట్ర కార్యదర్శులు రంగన్న, మురళీకృష్ణ, విశ్వనాథ రెడ్డి, చెంగారెడ్డి, రాజారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు రఘునాథ్, రాజారెడ్డి, కౌన్సిలర్లు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, పార్టీలోని పలు విభాగాల నాయకులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ముస్లింల అభ్యున్నతికి పెద్దపీట


అమ్మును సన్మానిస్తున్న ఎంపీ రెడ్డెప్ప

పుంగనూరు: ముస్లింల అభ్యున్నతికి మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని జెడ్పీ చైర్మన్ ఎంపీ రెడ్డెప్ప తెలిపారు. జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా నూతనంగా నియమితులైన అమ్మును శనివారం స్థానిక శ్రీకృష్ణ ఆలయంలో జరిగిన కార్య క్రమంలో రాష్ట్ర జానపద కళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, పీకెఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్‌తో కలసి ఎంపీ సన్మానించారు. ఎంపీ మాట్లాడుతూ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి , రాజంపేటఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి ఆధ్వర్యంలో ముస్లింలకు అధిక రాజకీయ పదవులు కల్పించి, గుర్తింపు ఇచ్చారని కొనియాడారు. మసీదులకు, షాదీమహాళ్లకు, శ్మశానవాటికలకు సొంత నిధులు ఖర్చుచేశారని కొనియాడారు. యాదవ సంఘ నాయకులు వాణిలక్ష్మీ, గంగులమ్మ, గౌరమ్మ, రెడ్డెప్పరెడ్డి యాదవ్, సుబ్బన్న యాదవ్, వైఎస్సార్‌సీపీ నాయకులు రాజేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ జిల్లా జట్ల ఎంపిక


బాలుర జట్టు


బాలికల జట్టు

పెద్దపంజాణి: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్–17 వాలీబాల్ బాల, బాలికల జిల్లా స్థాయి జట్లను శనివారం ఎంపిక చేశారు. మండలంలోని నిడిగుంట జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన ఎంపిక పోటీలను జెడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు. జిల్లా నలుమూలల నుంచి 336 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ప్రతిభ చాటిన 15 మంది విద్యార్థులను బాలుర జిల్లా జట్టుకు, మరో 15 మంది విద్యార్థినులను బాలికల జట్టుకు ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారుల వివరాలను హెచ్‌ఎం నౌషాద్, పీడీ శివ ప్రకటించారు.

రూ.3.5 లక్షల కర్ణాటక మద్యం పట్టివేత

– ఐదుగురు నిందితుల అరెస్ట్


నిందితుల అరెస్ట్ చూపుతున్న పోలీసులు

గంగవరం: కర్ణాటక నుంచి మద్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఐదుగురు నిందితులను గంగవరం పోలీసులు బెంగళూరు హైవేలోని దండపల్లి బైపాస్ రోడ్డు వైఎస్సార్ జంక్షన్ వద్ద శనివారం పట్టుకుని అరెస్ట్ చేశారు. నిందితులను పలమనేరు డీఎస్పీ సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో గంగవరం పోలీస్ స్టేషన్ వద్ద అరెస్ట్ చూపించారు. డీఎస్పీ కథనం.. పలమనేరు నియోజకవర్గ పరిధిలోని గంగవరం, బైరెడ్డిపల్లి, పలమనేరు మండలాలకు చెందిన పలువురు కర్ణాటక రాష్ట్రంలోని మద్యం దళారీలతో ఒప్పందం కుదుర్చుకుని అక్కడి నుంచి ఏపీకి మద్యం తరలించి అధిక ధరలకు విక్రయించేవాళ్లు. కొన్నేళ్లుగా ఈ తంతు కొనసాగుతోంది. ఈ క్రమంలో కర్ణాటకలోని తాయిలూరుకు చెందిన వ్యక్తి ద్వారా రూ.3.5 లక్షల విలువ చేసే 30 కేసులు మద్యం బైక్, కారులో నింపుకుని బెంగుళూరు హైవేపై వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎస్‌ఐ సుధాకర్‌రెడ్డి, పోలీసు, ఐడీ పార్టీ సిబ్బందితో కలిసి దండపల్లి క్రాస్ వద్ద వాహనాల తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలో ముందు వస్తున్న బైక్‌ను ఆపగా వెనుక కూర్చున్న వ్యక్తి పారిపోయాడు. అనుమానం వచ్చి తనిఖీ చేయగా బైక్‌లో రెండు కేసులు, వెనుక కారులో 28 కేసుల మద్యాన్ని పోలీసులు గుర్తించారు. వెంటనే నిందితులు బైరెడ్డిపల్లి మండలానికి చెందిన శ్రీనివాసులు, మహిందర్, హుస్సేన్ బాషా, ప్రతాప్, గంగవరం మండలానికి చెందిన మనోజ్, పలమనేరు మండలానికి చెందిన చిన్నరెడ్డెప్ప మొత్తం ఆరుగురిలో ఒకడు పారిపోగా మిగిలిన ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి మద్యం స్వాధీనం చేసుకున్నారు. మద్యం రవాణాకు ఉపయోగించిన కారు, బైక్‌ను సీజ్ చేసి స్టేషన్‌కు తరలించారు. పట్టుబడిన ఐదుగురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు డీఎస్పీ తెలిపారు.

షూటింగ్ బాల్ జిల్లా జట్ల ఎంపిక


బాలికల జట్టుతో ఉపాధ్యాయులు


రామకుప్పం(శాంతిపురం): ఉమ్మడి చిత్తూరు జిల్లా అండర్–19 షూటింగ్ బాల్ జట్లను శనివారం రామకుప్పం గురుకులంలో ఎంపిక చేశారు. బాలికల జట్టుకు నాగమ్మ, డిల్లీ హిమజ, రెడ్డిమౌనిక, నందిని, తేజశ్రీ, కీర్తి, వి.సంధ్య, ఎం.సంధ్య, కల్పన, పద్మిని, పీఎస్ మౌనిక, లిఖిత ఎంపికయ్యారు. బాలుర జట్టుకు సుధీర్, భానుప్రకాష్, వెంకీ, సంజయ్, నిరంజన్, మదన్, దిలీప్, అనిల్, ఎం.మదన్, ఫరీద్ అహ్మద్, ప్రవీణ్, ధరణి ఎంపికైనట్టు ఆర్గనైజర్ రమణారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు మన్సూర్ ఆలీ, తులసీరాం, నరేష్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో విద్యావిప్లవం


విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్న జ్ఞానేంద్రరెడ్డి, మేయర్ అముద, డీఈఓ విజయేంద్రరావు తదితరులు

సాక్షి, చిత్తూరు: రాష్ట్రంలో విద్య, సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యమిచ్చారని విదేశీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు జ్ఞానేంద్రరెడ్డి తెలిపారు. శనివారం డీఆర్డీఏ సమావేశపు మందిరంలో ఉత్తర అమెరికా తెలుగు సమితి ఆధ్వర్యంతో చిత్తూరు, పలమనేరు, జీడీనెల్లూరు, పూతలపట్టు మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 20 మంది ప్రతిభావంతులైన 10వ తరగతి విద్యార్థులకు ఒక్కొక్కరికీ రూ.20 వేల చొప్పున స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట ప్రభుత్వం విద్యలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందన్నారు. ఉత్తర అమెరికా తెలుగు సమితి ఆధ్వర్యంలో అందిస్తున్న ఈ స్కాలర్ షిప్‌లు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. వచ్చే ఏడాదిలో కూడా ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేస్తారన్నారు. ఉత్తర అమెరికా తెలుగు సమితి ఆధ్వర్యంలో జిల్లాలో వంద మినరల్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్టు వెల్లడించారు. చిత్తూరు నగర మేయర్ అముద మాట్లాడుతూ విద్యార్థులు సత్ప్రవర్తనతో తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలన్నారు. డీఈఓ విజయేంద్రరావు, చిత్తూరు నగర డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉత్తర అమెరికా తెలుగు సమితి ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన పిల్లలకు ప్రోత్సాహకంగా స్కాలర్ షిప్‌లు అందించడం సంతోషంగా ఉందన్నారు. నాటా సెక్రటరీ నాగరాజు మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో అనేక కార్యక్రమాలు చేపట్టామని, విభిన్న ప్రతిభావంతులకు వీల్ చైర్ల పంపిణీతో పాటు విద్యాభివృద్ధికి తోడ్పాటునందించేందుకు స్కాలర్ షిప్‌లను పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులు సౌమ్య, పూజిత, రోహిత మాట్లాడుతూ ముఖ్యమంత్రి పాఠశాలల్లో అమలు చేస్తున్న పథకాలు తమకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చిత్తూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాహుల్‌రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

త్రోబాల్ జట్టుకు ఎంపిక



పెద్దపంజాణి: మండలంలోని పెద్దవెలగటూరు జెడ్పీ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థులు జశ్వంత్, తేజస్ అండర్–14 త్రోబాల్ జిల్లా జట్టుకు ఎంపికైనట్లు హెచ్‌ఎం రవి శనివారం తెలిపారు. ఈ నెల 30వ తేదీ ఏకాంబర కుప్పంలో జరిగిన ఎంపిక పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. పీడీ భవానీ, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

'గడప గడపకు' వందరోజుల పండుగ


వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్సీ భరత్

శాంతిపురం: కుప్పం నియోజకవర్గంలో గడప గడపకు మన ప్రభు త్వం కార్యక్రమం శుక్రవారంతో వంద రోజులు పూర్తి చేసుకుంది. ఎమ్మెల్సీ భరత్ నాయకత్వంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో కా ర్యక్రమం విజయవంతంగా సాగుతోంది. వందవ రోజు మండలంలోని సి.బండపల్లి పంచాయతీలోని బేవనపల్లె, రాళ్లపల్లె, ముద్దనపల్లె, డీటీ పల్లె గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం పండుగ వాతావరణంలో జరిగింది. ఎమ్మెల్సీ, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ముద్దనపల్లెలో స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన కేక్‌ను ఎమ్మెల్సీ భరత్ కట్ చేశారు.

వైఎస్సార్ సీపీలోకి టీడీపీ కుటుంబాలు

ముద్దనపల్లెకు చెందిన ఆరు తెలుగుదేశం పార్టీ కుటుంబాలు ఎమ్మెల్సీ భరత్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరాయి. శనివారం గడప గడపకు మన ప్రభు త్వంలో భాగంగా గ్రామానికి చెందిన సుబ్రమణ్యం, శి వ, శ్రీనివాసులు, రాధాకృష్ణ, సుబ్రమణ్యం, రామకృష్ణప్ప తమ కుటుంబ సభ్యులతో సహా వైఎస్సార్ సీపీలో చేరాయి. మారాయి. అలాగే బేవనపల్లెకు చెందిన కిషోర్, వసంత్‌కుమార్, ప్రకాష్ కూడా పార్టీలో చేరారు. జెడ్పీటీసీ శ్రీనివాసులు, ఎంపీపీ వసుంధర, ఎంపీడీఓ హేమమాలిని, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, నాయకులు కోదండరెడ్డి, చంద్ర, బుజ్జి, స్థానిక సర్పంచ్ కుమర్‌రాజా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వాటర్ ప్యూరిఫయ్యర్ వితరణ

శాంతిపురం: అబకలదొడ్డి వద్ద ఉన్న ఐటీఐ విద్యార్థుల కోసం కుప్పం 'అనుకోని అతిథులం మేము' సంస్థ సభ్యులు శనివారం వాటర్ ప్యూరిఫయ్యర్‌ను వితరణగా అందించారు. విద్యార్థులకు రక్షిత మంచి నీటిని అందుబాటులోకి తేవాలన్న లక్ష్యంతో ప్యూరిఫయ్యర్ అందించడం అభినందనీయమని ప్రిన్సిపాల్ నగేష్ ప్రశంసించారు.

మంత్రికి న్యూఇయర్ శుభాకాంక్షలు


మంత్రికి శుభాకాంక్షలు చెబుతున్న నాయకులు

పలమనేరు: పలమనేరు మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు చౌడేపల్లె పర్యటనలో ఉన్న రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని శనివారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలసిన వారిలో జెడ్పీ చైర్మెన్ శ్రీనివాసులు, మండల కన్వీనర్ బాలాజీనాయుడు, ఆస్పత్రి కమిటీ చైర్మెన్ చెంగారెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు రాజారెడ్డి, ఆత్మా చైర్మన్ గోవిందరెడ్డి, పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులున్నారు.

నియామకం

పెద్దపంజాణి: వీఆర్వోల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలంలోని గంకొండ వీఆర్వో సుబ్రమణ్యం ఆచారి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. నూతన కార్యవర్గ ఎన్నికలు జిల్లా కేంద్రంలోని రెవెన్యూ భవనంలో జిల్లా అధ్యక్షుడు బాలాజీ అధ్వర్యంలో గురువారం నిర్వహించారు.

విద్యార్థినులకు కిట్ల పంపిణీ

సదుం: స్థానిక బీసీ బాలికల హాస్టల్‌లోని 20 మంది విద్యార్థినులకు లయన్స్‌క్లబ్ సభ్యులు శనివారం కిట్లను పంపిణీ చేశారు. కిట్లలో అద్దం, టవల్, బ్రష్, పేస్టు, సోపు, షాంపు తదితర వస్తువులు ఉన్నాయి. వార్డెన్ ఉమామహేశ్వరి, క్లబ్ రీజన్ చైర్మన్ రాజారెడ్డి, మనోజ్‌రెడ్డి, అదితి పాల్గొన్నారు.

అయ్యప్పస్వామిని కించపరిచిన వారిని శిక్షించాలి


పుంగనూరులో ర్యాలీ చేస్తున్న అయ్యప్ప భక్తులు

పుంగనూరు: హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా శబరిమలై అయ్యప్పస్వామిని దూషించిన బైరీ నరేష్‌పై కేసు నమోదు చేసి, శిక్షించాలని పలువురు అయ్యప్ప స్వాములు పట్టణంలో ఆందోళన చేపట్టారు. శనివారం హిందూజాగరణ సమితి, శ్రీధర్మ శాస్త్రసేవా సంఘం ఆధ్వర్యంలో భక్తులు పట్టణంలో ర్యాలీ నిర్వహించి, అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి హిందూ జెండాను కట్టారు. బైరీ నరేష్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఎస్‌ఐ మోహన్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం


డ్రిల్లింగ్ పనులను పరిశీస్తున్న చైర్మన్ అలీమ్‌బాషా

పుంగనూరు: మున్సిపల్ పరిధిలోని రాంనగర్ కాలనీలో తాగు సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుం టున్నట్లు మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా తెలిపారు. శనివా రం కాలనీలో బోరు డ్రిల్లింగ్ పనులను ప్రారంభించారు డీఈఈ మహేష్, ఏఈ కృష్ణకుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు సలామత్ పాల్గొన్నారు.

ప్రమాదంలో యువకుడి మృతి

పలమనేరు: మండలంలోని సాకేవూరు వద్ద పలమనేరు–కుప్పం రహదారిపై కారు బైక్‌ను ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు మృతిచెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. బైరెడ్డిపల్లి మండలం, లక్కనపల్లికి చెందిన వెల్డర్ వసీం(23) సొంత పనిపై పలమనేరుకు బయలుదేరాడు. సాకేవూరు వద్ద బైరెడ్డిపల్లివైపు ఎదురుగా వస్తున్న కారు వేగంగా బైక్‌ను ఢీకొంది. దీంతో తలకు తీవ్రగాయాలైన వసీం అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని పలమనేరు పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

ట్యాబ్‌ల పంపిణీ

బైరెడ్డిపల్లి: మండలంలోని నాచుకుప్పం ప్రభుత్వ పాఠశాలలో శనివారం ప్రభుత్వం అందజేసిన ట్యాబ్‌లను ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ నారాయణస్వామి, సర్పంచ్ రమణారెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు పాల్గొన్నారు.

గంగవరం: మండలంలోని కల్లుపల్లి జెడ్పీ హైస్కూల్‌లో 8వ తరగతి విద్యార్థులకు శనివారం ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద చేతుల మీదుగా పంపిణీ చేశారు. గంగ్రాజుపల్లె పంచాయతీ పెద్దఉగిణి జెడ్పీ హైస్కూల్‌లో వైస్ ఎంపీపీ ఆదాంబాషా ఆధ్వర్యంలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు

సమస్యలను పరిష్కరించాలి

రొంపిచెర్ల: ప్రజల వినతులు, సమస్యలను సచివాలయ సిబ్బంది తక్షణం పరిష్కరించాలని డీఎల్‌డీవో రవికుమార్ తెలిపారు. శనివారం మండలంలోని బండకిందపల్లె, బొమ్మయ్యగారిపల్లె, రొంపిచెర్ల, మోటుమల్లెల గ్రామ సచివాలయాలను ఆయన తనిఖీ చేశారు. ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అన్నారు. ఎంపీడీవో రాజేంద్ర పాల్గొన్నారు.

పలమనేరులో బాస్ సమావేశం

పలమనేరు: పలమనేరు బలిజ అభ్యున్నత సేవా సంఘం సమావేశం స్థానిక పీజేసీ కల్యాణ మండపంలో సంఘ అధ్యక్ష, కార్యదర్శులు బాబు, కిరణ్‌ల అధ్యక్షతన శనివారం జరిగింది. ఫిబ్రవరి 16న పట్టణంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ప్రతిష్ఠకు భూమి పూజ చేయాలని నిర్ణయించారు. బాస్ క్యాలెండర్ల పంపిణీని స్థానిక గంగమ్మగుడి చైర్మెన్ నరేష్ బృందానికి అప్పగించారు. సంఘ నాయకులు సుధాకర్, ఆకుల గజేంద్ర ప్రసాద్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

యూత్ అధ్యక్షుడిగా రంగా


నియామకపత్రం అందజేస్తున్న శ్రీనివాసులు

పుంగనూరు: కురబ సంఘం పుంగనూరు నియోజకవర్గ యూత్ అధ్యక్షుడిగా మార్లపల్లెకు చెందిన రంగాను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు జబ్బాల శ్రీనివాసులు తెలిపారు. శనివారం ఆయన మార్లపల్లెలో భక్తకనకదాసు జయంతి వేడుకల్లో పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా రంగాకు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రంగా మాట్లాడుతూ కురబ కులస్తుల అభ్యున్నతికి కృషి చేస్తామని తెలిపారు.

4 నుంచి సమ్మేటివ్ పరీక్షలు

పలమనేరు: మండలంలోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో జనవరి 4 నుంచి సమ్మేటివ్ అసెస్మెంట్–1 పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలని ఎంఈవో లీలారాణి సూచించారు. మండలంలోని ఎం.కోటూర్, చెత్తపెంట పాఠశాలలను శనివారం ఆమె తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణపై హెచ్‌ఎంలకు సూచనలు ఇచ్చారు.

కొత్త రేషన్‌కార్డుల పంపిణీ

పుంగనూరు: మున్సిపాలిటీలోని 21వ వార్డులో కొత్తగా మంజూరైన 20 రేషన్ కార్డులను వైఎస్సార్ సీపీ పట్టణ కార్యదర్శి ఇంతియాజ్‌ఖాన్ పంపిణీ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి అర్హులందరికీ కార్డులు మంజూరు చేయాలని ఆదేశించారన్నారు.

వేమన జయంతి ప్రకటనపై హర్షం

పలమనేరు: ఈనెల 19న వేమన జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నట్టు జీవో 164ను విడుదల చేయడంపై స్థానిక యోగివేమారెడ్డి చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు చెంగారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆమేరకు పట్టణంలోని మార్కెట్‌కమిటీ వద్ద వేమన చిత్రపటానికి పూలమాల వేసి పూజచేశారు.

2023 పాఠకులకు, ప్రకటన కర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



హ్యాపీ హ్యాపీ న్యూ ఇయర్

పలమనేరు: ఆంగ్ల నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు శనివారం సాయంత్రం నుంచే నియోజకవర్గ ప్రజలు సిద్ధమయ్యారు. నియోజకవర్గంలోని పలు ఆలయాలు సుందరంగా ముస్తాబయ్యాయి. చర్చిలన్నీ విద్యుత్ కాంతులతో మిరిమిట్లు గొలుపుతున్నాయి. బేకరీలు, ఫ్యాన్సీ, వస్త్రదుకాణాలు జనంతో కిటకిటలాడాయి. ఫ్లవర్ బొకేలు, ఫ్రెండ్షిప్ బ్యాండ్లకు గిరాకీ ఏర్పడింది.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు ..

మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ పవిత్ర, కౌన్సిలర్లు, అధికారులు ఎమ్మెల్యే వెంకటేగౌడచే కేక్‌కట్ చేయించి, శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ రోజా, జెడ్పీటీసీ మల్లిక, కన్వీనర్ బాలాజీ నాయుడు, రూరల్ మండల నాయకులతో కలసి ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు.

ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి..

ఈ కొత్త సంవత్సరంలో నియోజకవర్గ ప్రజల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఎమ్మెల్యే వెంకటేగౌడ ఆకాంక్షించారు. ప్రజలకు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. ముఖ్యంగా పాడిపంటలతో రైతులు సంతోషంగా ఉండాలని పేర్కొన్నారు.

న్యూ ఇయర్‌కు ఆలయాల ముస్తాబు

కుప్పం: ఆంగ్ల నూతన సంవత్సరం, వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలోని ఆలయాలు ముస్తాబయ్యాయి. పట్టణ సమీపం లక్ష్మీపురంలోని ప్రముఖ శ్రీవరదరాజస్వామి ఆలయం, కనమనపల్లె శ్రీనివాస ఆలయంలో విస్తృత ఏర్పాట్లు చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం పంపే వజ్రకిరీటం అలంకరణతో స్వామి వారు ఆదివారం భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు వరదరాజస్వామి ఆలయ కమిటీ తెలిపింది.


కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ


కుప్పం: ముస్తాబైన వరదరాజస్వామి ఆలయం

































